# కాలము ప్రారంభము కాక మునుపు మర్మమైయున్న దేవుని జ్ఞానము

## The Secret Wisdom of God Before Time Began

### ఉపోద్ఘాతము

దేవుడు ప్రపంచములను సృజింపకముందు ఆయన మనస్సును తెలియజేసే లేఖనములను సూచించుట ఈ పాఠము యొక్క ఉద్దేశము. లేఖనములను సరిగా చదువుట కొరకు అసలు సందర్భపు క్లుప్త వివరణ ఇవ్వబడినది. ఈ గ్రంథకర్త వ్రాసిన ఇతర పుస్తకములలో నుండి మరింత వివరణ కొరకు సూచనలు ఇవ్వబడినవి. ఈ సూచనలు ఉన్న పుస్తకములు ముద్రించబడి వెబ్‌సైట్‌లో ఉంచబడినవి. వెబ్‌సైట్ www.kingdomofchrist.info

> *పరిపూర్ణులైన వారి మధ్య జ్ఞానమును బోధించుచున్నాము, అది ఈ లోకజ్ఞానము కాదు, నిరర్థకులై పోవుచున్న ఈ లోకాధికారుల జ్ఞానమును కాదు గానీ దేవుని జ్ఞానము మర్మమైనట్టుగా బోధించు చున్నాము. ఈ జ్ఞానము మరుగైయుండెను. జగదుత్పత్తికి ముందుగానే దీనిని దేవుడు మన మహిమ నిమిత్తము నియమించెను. అది లోకాధికారు లలో ఎవరికిని తెలియదు, అది వారికి తెలిసియుండిన యెడల మహిమ స్వరూపియగు ప్రభువును సిలువ వేయకపోయి ఉందురు. ఇందును గూర్చి దేవుడు తన్ను ప్రేమించు వారి కొరకు ఏవి సిద్ధ పరిచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు అని వ్రాయబడియున్నది. మనకైతే దేవుడు వాటిని తన ఆత్మ వలన బయలుపరచియున్నాడు. ఆ ఆత్మ అన్నింటిని దేవుని మర్మములను కూడా పరిశోధించుచున్నాడు.* *1 కొరింథీ. 2:6-10*

దేవుని ప్రేమించుటకు నిర్ణయించుకొనిన పరిపక్వత చెందిన ప్రజలందరూ, ఈ భౌతిక విశ్వము మరియు మానవ సృష్టి ద్వారాఆయన సంకల్పించిన మర్మమైయున్న జ్ఞానములో చేర్చబడియున్నారు. దేవుని రాజ్యములోని ఆత్మీయ జీవితములోనికి "విశ్వాస ద్వారము"ను బాహాటముగా తెరచుటకు ఆశగల క్రైస్తవుల కొరకు ఈ వరుస పాఠములు వ్రాయబడినవి (కొలొస్స. 3:1-3) వారెందుకు సృజింపబడినారో తెలియక అంధకారములో ఉన్న ప్రజల ప్రయోజనము నిమిత్తము కూడా ఈ పాఠాలు ఉప యోగపడతాయి. మన బంధువులతో స్నేహితులతో మన నిరీక్షణను గూర్చి చర్చించు క్రైస్తవులందరికీ ఈ పాఠాలు ఉపయోగకరము (1 పేతురు 3:13-16).

ఈ పాఠములో కాలము ప్రారంభము కాకమునుపు దేవుని మనస్సును తెలుపు ఇతర లేఖనములను ధ్యానించుదము. లోతైన వ్యక్తిగత బైబిలు ధ్యానము కొరకు క్రమ క్రమముగా నేర్చుకొను ఉద్దేశముతో విశ్వాస నిర్మాణము కొరకు రూపొందించిన పాఠములలో ఇది మొదటి పాఠము.

దేవుని గూర్చి ఏమి నమ్మవలెనో తెలిసికొనుటకు ఇతరులపై "ఆధారపడు బలహీనత"గల అపరిపక్వ క్రైస్తవుల కొరకు ఈ వరుస పాఠములు రూపొందించబడినవి (2 తిమోతి 2:15; హెబ్రీ 5:12). మనము వ్యక్తిగతముగా ఈ ప్రకటనలను నమ్ముటకు నిర్ణయించుకొనినట్లయితే, అప్పుడు మనము మన సొంత నమ్మికలకు మన జీవితము లను అర్పించుకొనుస్థితిలో ఉంటాము. సూత్రమేమంటే దేవుని వాక్యమును విని గ్రహించి; దానిని విశ్వసించుటకు నిర్ణయించుకొని; అప్పుడు విశ్వాస జీవితమునకు మనలను మనము అప్పగించుకొనవలెను (రోమా 4:20, 21). ఫలితము మనము భూమిమీద జీవిస్తూ ఉండగానే, రాజ్యములో మన జీవితము, మనలో దేవుని రాజ్యము ఉంటుంది (లూకా 17:20, 21; అపొ. కార్య. 26:18).

### పాఠము

బైబిలు, దేవుని నిత్య రాజ్యమునకు పిల్లలను చేర్చు ఉద్దేశము కొరకు మానవు లను సృష్టించుటను గూర్చిన దేవుని కథ. ఈ దైవగ్రంథము, పరిశుద్ధాత్మ పూర్ణులైన మనుష్యుల ద్వారా వ్రాయబడిన వివిధ సాహిత్యములను కలిగి ఉన్నది. అపొస్తలుడైన పౌలు, మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము. 1 కొరింథీ. 2:13 అన్నాడు. 2 తిమోతి 3:16, 17; 2 పేతురు 1:20, 21 చూడండి.

దేవుడు తన కథను, మనుష్యుల కొరకు మనుష్యులు వ్రాసిన సాహిత్యము ద్వారా అందించినాడు. ఈ మనుష్యులు, విడిగా ఉన్న మరియు సంకీర్ణమైన వృత్తాంత ములను ఎన్నుకొని, మనము వినవలెనని దేవుడు కోరుకొనిన కథను, వరుస క్రమంలో మనకందించినారు. విడిగా ఉన్న వృత్తాంతములను మనము పాతనిబంధనలో ఆది కాండము నుంచి ఎస్తేరు గ్రంథము వరకు చూడగలము. కొత్త నిబంధనలో చారిత్రక కథలు నాలుగు సువార్తలు మరియు అపొస్తలుల కార్యములలో ఉన్నవి. ఈ వ్యక్తిగత వృత్తాంతములు చదివి "దేవుడు, అబ్రాహాము, యోసేపు మరియు ఇతర పాత్రలైన పేతురు, పౌలు, యోహాను లాంటి వారితో ఏమి చేస్తున్నాడు?" అని అడుగుతాము. కథ, యోసేపు లేక పౌలును గూర్చినది కాదు గానీ, ఈ వ్యక్తులతో దేవుడేమి చేస్తున్నాడు అనునది. యేసు భూమిపై ఉన్నప్పుడు దేవుడు యేసు క్రీస్తుతో ఏమి చేస్తున్నాడు? అని మనము అడుగుతాము. ఒక ప్రత్యేక వ్యక్తిగత వృత్తాంతము వద్ద దేవుడు ఏమి చేస్తున్నాడో మనమర్థము చేసికొనిన తరువాత, "నా సహజ అవసరత యైన మహిమను గూర్చి, 2 కొరింథీ. 2:6-10లో పౌలు ప్రకటనతో ఈ కథ ఏమిచేస్తుంది? "అని మనము అడుగుతాము. కొరింథీ పత్రికలు క్రైస్తవుల కొరకు వ్రాయబడి నవి, కాబట్టి, సరైన సందర్భములో ఈ లేఖనములను మనము చదువుతాము.

కొరింథులోని దేవుని సంఘమునకు పౌలు ఏమి వ్రాసినాడో అర్థము చేసికొనుట కష్టము కాదు. వారు, వారి ఆత్మీయ విశ్వాస ద్వారముతో ఇబ్బందిపడుతున్న ప్రజలై అన్యుల నేపద్యము నుండి వచ్చిన క్రైస్తవులు (అపొ. కార్య.14:27; 1 కొరింథీ. 3:1-4). "అనేకులు లోక రీతిని జ్ఞానులు కారు" 1 కొరింథీ. 1:26. మన గురించి దేవుడు తన మనసన్సులో ఏమి కలిగియున్నాడో దానిని పరిశుద్ధాత్మ నుండి పొందిన పౌలు లోతైన ప్రకటనను, అర్థవంతంగా చదివిన తరువాత, దానిని సత్యము అని అంగీకరించుటకు మనము నిర్ణయించుకొనవచ్చును. అంగీకరించుట లేక తిరస్క రించుట మన ఇష్టము, కానీ దానిని మార్చకూడదు (2 కొరింథీ. 13:8). యేసుక్రీస్తు ద్వారా క్రైస్తవుల కొరకు దేవుడేమి చేసినాడో, అది సృష్టికి ముందు దేవుని మనస్సులోని మర్మమై ఉన్నజ్ఞానమును బయలుపరుస్తుంది. (1 కొరింథీ. 1:30, 31) "క్రీస్తునందు"న్న ప్రజలను గూర్చిన ఆయన జ్ఞానము, **కాలము ప్రారంభము కాక మునుపు మన మహిమ నిమిత్తము నిలిపి ఉంచ బడియున్నది.**

మనము సొంతగా లేఖనములను వినుట, అర్థము చేసికొనుట మరియు నమ్ముట ద్వారా మన విశ్వాసము వృద్ధిఅవుతుంది (రోమా 10:17). మన విశ్వాసము, మన ప్రవర్తనలో తెలియబడక ముందు, మన మనస్సు హృదయములలో అది దేవుని వాక్యముతో కలిసిపోవలెను (హెబ్రీ. 4:2). ఈ గమనము క్రమక్రమముగా జరుగునది. మనము మన మనస్సులలో నేర్చుకొని అర్థము చేసికొని, నమ్ముతాము. ఈ క్రమము మన హృదయములలో విశ్వాసము కలిగి ఉండునట్లు శక్తి కలిగిస్తుంది. విశ్వాసమనునది మనము సొంతగా ఎన్నుకొను సంగతి; అయితే, "విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము" హెబ్రీ. 11:6. దేవుని వాక్యమును మనము లోతుగా అధ్యయ నము చేయుట ద్వారా ఇది సంభవించి అభివృద్ధి చెందుతుండగా దేవుని వాక్యము నుండి మన మనస్సులలో మనము నమ్మినది, మన ఆత్మీయ పరిధిలో ఒక భాగమ వుతుంది. ఈ వరుస పాఠముల ఉపోద్ఘాతములో "జీవితపెట్టె" అని పిలువబడిన దానికి ఈ ఆత్మీయ పరిధి సమానమైనది.

"మానవ జ్ఞానపు జీవితపు పెట్టె"లో చిక్కుకొనిన క్రైస్తవులు, వారి ప్రస్తుతపు ఆత్మీయ స్థాయికి పైగా అధిక సామర్థ్యము కలిగియుండుటకు, సూత్రప్రాయమైన బైబిలు అధ్యయనము, వ్యక్తిగత నమ్మిక మరియు విశ్వాసము వారి మార్గమైయుండాలి. (2 కొరింథీ. 3:18). మనము ఈ లోకపెట్టె యొక్క మూతను తొలగించుకొని, "దేవుని జ్ఞానపు ఆత్మీయ పెట్టె" లోనికి కదులుతాము. దీనిని మనము సొంతగా దేవుని వాక్యమును వినుట, నమ్ముట మరియు మన విశ్వాసము దానిపైనుంచుట ద్వారా చేస్తాము. మన విశ్వాసము "నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమై నవి యున్నవనుటకు రుజువునైయున్నది" హెబ్రీ 11:1. మన విశ్వాసస్థాయి, మనము దేవుని వాక్యము నుంచి మన గురించి ఏమి నేర్చుకొనినామో దానిని గూర్చి మన ఆసక్తిని నిర్ణయిస్తుంది. మన ఆసక్తి స్థాయి, మన ప్రవర్తనపై మనము కలిగియున్న క్రమశిక్షణను నిర్ణయిస్తుంది (యోహాను 2:17). ఆ విధముగా మన విశ్వాసము పరీక్షింప బడిన సమయములలో మన నీతి ప్రవర్తన దానికి రుజువుగా ఉంటుంది. (యాకోబు 1:2-4; 2:21-23). "ఎందుకనిన నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాసమూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలుపరచబడుచున్నది" రోమా 1:17.

1 కొరింథీ. 2:6-10ని చదువు సందర్భము, క్లోయె ఇంటి వారు అపోస్తలుడైన పౌలుకు తెలిపిన, కొరింథు సంఘములోని విభజనను గూర్చినదైయున్నది (1 కొరింథీ. 1:10-12). సంఘమునకు ఆయన వ్రాసిన పత్రికలో ఈ సమాచారమును గుర్తించిన తరువాత ఆయన దేవుని జ్ఞానమునకు విరుద్ధమైన మానవ జ్ఞానమును గూర్చిన దీర్ఘ సంభాషణలో మునిగినాడు. దయచేసి మొదటి కొరింథీ మొదటి నాలుగు అధ్యా యములు చదవండి. ఆయన వారి ఆలోచన కొరకు రెండు జ్ఞానముల ఆధారమును పోల్చి చూపించినాడు. దేవుని జ్ఞానమందలి విశ్వాసము, మనుష్యులను వెంబడించు "ఆధారపడు జబ్బు"ను పరిష్కరిస్తుంది. (ఈ వరుస పాఠముల యొక్క గురి ఆధారపడు జబ్బును నయము చేయుటయైయున్నది). ఈ భాగములో మనము నేర్చుకొనిన దేమంటే, సృష్టికి ముందు దేవుని మనస్సులో ఉన్న దానితో మన బైబిలు అధ్యయన మును ప్రారంభించుట. దేవుని ఉద్దేశ్యమును మన మనస్సునందుంచుకొని బైబిలు చదువుటకు ఇది మనకు సహాయపడుతుంది. కొందరు కృప మాత్రమే అను ఉద్దేశ మును మనస్సునందుంచుకొని బైబిలు చదువుతున్నట్లు కనిపిస్తుంది. దేవుని ఉద్దేశము, కృప రెండింటిని గూర్చి పౌలు తిమోతికి వ్రాసినాడు (2 తిమోతి 1:9, 10). బైబిలులోని దేవుని కథ ఆయన మనస్సులో ఏముందను దానిని గూర్చినది. ఆయనను ప్రేమించు పరిపక్వత చెందిన ప్రజల కొరకు ఆయన తన మనస్సులో కొంత కలిగియున్నాడు అది" కంటికి కనబడ లేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు. ఈ మర్మమైయున్న దేవుని ప్రణాళికను పౌలు వివరించి చెప్పలేదు. అయితే, అది మహిమ కొరకైన మన అవసరతను తృప్తిపరచుటకు నిర్ణయించబడినదని మన మర్థము చేసికొన్నాము. రోమాలోని పరిశుద్ధులకు ఆయన వ్రాసిన పత్రికలో ప్రత్యేకముగా చెప్పినాడు.

> *దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి, మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము. ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్ఠుడగునట్లు, దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెను. మరియు ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను, ఎవరిని పిలిచెనో వారిని నీతి మంతులుగా తీర్చెను; ఎవరిని నీతి మంతులుగా తీర్చెనో వారిని మహిమ పరచెను.*
>
> *రోమా 8:28-30*

పైన చెప్పిన ప్రకటన యొక్క సందర్భము, "రోమాలోని పరిశుద్ధుల"కు పౌలు వ్రాసిన పత్రిక మొదటి భాగపు సారాంశము నందు కనుగొనబడుతుంది. ఈ భాగము యొక్క ఉద్దేశము, క్రైస్తవులైన యూదులు మరియు అన్యులతో దేవుని గత మరియు ప్రస్తుత సంబంధమును తెలుపుట. వీరు యూదులు, అన్యులు అను నేపథ్యము నుండి క్రైస్తవులై, దేవుని కుటుంబము నందు "సహోదర ప్రేమలో ఒకరి పట్ల ఒకరు అంకితమయిన" వారు (రోమా 11:13-21; 12:9-16). దేవుని కుటుంబము రోమా పత్రికలో క్రీస్తు సంఘములుగా, కొరింథీ పత్రికలలో దేవుని సంఘముగా గుర్తింపబడినది (రోమా 16: 16; 1 కొరింథీ. 1:2; 2 కొరింథీ. 1:1). రోమా 3:10-18లో "ఆదామునందు"న్న పరిపక్వత చెందిన ప్రజలందరికి మంచిని ఎన్నుకొనుటలో ఉన్న అసమర్థతను తెలుపు ప్రకటనను పౌలు చేసినాడు. ఈ విషయముననుసరించి, ఎనిమిదవ అధ్యాయములో మన వాక్య భాగము వరకు యేసు సిలువ మరణమును ఆధారము చేసికొని కృప సిద్ధాంతమును బోధించినాడు. ఈ బోధలయందలి విశ్వాసము మరియు మోషే ధర్మ శాస్త్రమునుండి విడుదల; ఈ రెండు "క్రీస్తునందు ఏ శిక్షా విధిలేని" (రోమా 8: 1, 2) కృపను క్రైస్తవులకు అందిస్తాయి. ఈ పరిస్థితులలో సృష్టికి ముందు దేవుని మనస్సులో ఉన్న పరిశుద్ధతలోనికి **దేవుని కుమారులు, కుమార్తెలను** పరిశుద్ధాత్ముడు నడిపిస్తాడు (2 కొరింథీ. 6:17, 18; 2 థెస్స. 2:13-15). రోమా 8: 5-27లో పరిశుద్ధాత్మ పాత్ర వివరించబడినది. ఈ సందర్భములో మనము రోమా 8:28-30 చదువుతాము.

మానవులందరినీ సృష్టించుట కొరకు **ముందుగా నిర్ణయించిన దేవుని ఉద్దేశమును** ఈ లేఖనములో మనము తెలిసికొనగలము. ఇది సాధారణమైన తిన్ననైన ప్రణాళిక. "తన్ను ప్రేమించు వారి మేలు కొరకు దేవుడు పనిచేయుట" వలన క్రైస్తవులు ఆయన పరిశుద్ధపరచు ప్రణాళికనందు వారి విశ్వాసమును ఉంచుతారు. మనలను పరిశుద్ధ పరచుక్రమము కూడా సాధారణమైనదే; మనలను మనము ఆయన కుమారుని స్వరూపములోనికి మార్చుకొంటాము. దేవుని కొత్త నిబంధనలో ఇవ్వబడిన "జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము" యేసుక్రీస్తు యొక్క జీవితము మరియు బోధలయందు తెలియజేయబడినది (యోహాను 1:3, 4; 1 యోహాను 1:1-4; రోమా 8:1; హెబ్రీ. 10: 16). క్రొత్త నిబంధనలో దేవుడు సూచించిన నియమము/చట్టము ఇదే (హెబ్రీ. 10:16, 17).

క్రైస్తవులు పరిశుద్ధ పరచబడు కార్యక్రమము సాధారణమైనది. అయినప్పటికీ మనము తిరిగి జన్మించిన రోజు నుండి అది ప్రారంభమయ్యి, మన శరీరములను మన ఆత్మలు వీడిపోవు వరకు కొనసాగింపబడుతుంది (రోమా 6:22; ప్రకటన 2:10). క్రైస్తవులందరు చదివి, అర్థము చేసికొని, విశ్వాసము ద్వారా, మనలను సృష్టింపక మునుపు, మన గురించి ఆయన మనస్సులో ఉన్నదానితో మనలను మనము గుర్తించు కొనవలెనని దేవుడు ఎదురు చూస్తున్నాడు. రోమా పరిశుద్ధులు పౌలు పత్రిక చదువ వలెనని ఎదురు చూడబడ్డారు. మనము దానిని గ్రహింపుతో చదువగలము, దానిని మన మనస్సులలో నమ్మవలెనని నిర్ణయించుకొనగలము మరియు విశ్వాసముతో దానిని మన హృదయములలో పెట్టుకొనగలము. దేవుని నిత్యకుమారులుగా ఉండుటకు ఆయనను ప్రేమించువారి కొరకు యేసుక్రీస్తు ద్వారా సమస్తము సిద్ధపరచ బడినది. కాలము ప్రారంభమవక ముందే ఏర్పరచుకొనిన వారి కొరకు దేవుడు నిత్య జీవమును వాగ్దానము చేసినాడు.

> *దేవుడు ఏర్పరచుకొనిన వారి విశ్వాసము నిమిత్తమును, నిత్య జీవమును గూర్చిన నిరీక్షణతో కూడిన భక్తికిఆధారమగు సత్య విషయమైన అనుభవజ్ఞానము నిమిత్తమును, దేవుని దాసుడును యేసుక్రీస్తు అపోస్తలుడునైన పౌలు, మన అందరి విశ్వాస విషయములో నా నిజమైన కుమారుడగు తీతుకు శుభమని చెప్పి వ్రాయునది. ఆ నిత్యజీవమును అబద్ధమాడనేరని దేవుడు అనాదికాలమందే వాగ్దానము చేసెనుగానీ, ఇప్పుడు మన రక్షకుడైన దేవుని ఆజ్ఞప్రకారము నాకు అప్పగించబడిన సువార్త ప్రకటనవలన తన వాక్యమును యుక్తకాలముల యందు బయలుపరచెను. తండ్రియైన దేవుని నుండియు మన రక్షకుడైన యేసుక్రీస్తునుండియు కృపయు కనికరమును సమా ధానమును నీకు కలుగును గాక.*
>
> *తీతు 1:1-4*

ఈ లేఖనము ఒంటిగా నిలబడుతుంది. రచయిత అపోస్తలుడుగా ఏర్పరచబడిన వాడు మరియు యేసుక్రీస్తు ద్వారా పంపబడినవాడు అని అర్థము చేసికొనుట ద్వారా సందర్భము నిర్మించబడుతుంది (అపొ. కార్య. 26:14-18). ఎన్నుకొనబడిన వారి "విశ్వాస జ్ఞానములు నిత్యజీవపు నిరీక్షణపై ఆధారపడి ఉంటాయని" మనము తెలిసి కొన్నాము. నిత్యజీవపు అంశము మరియు దేవుని కుమారులుగా క్రైస్తవులు పరిశుద్ధ పరచబడుట ఒక్కటే. విశ్వాసియైన క్రైస్తవుని నిత్యజీవము, అతడు, ఆమె నీటిబాప్తిస్మము నుండి పైకివచ్చినప్పటి నుండి ప్రారంభమవుతుంది (రోమా 6:8-10). సిలువపై క్రీస్తు మరణము ద్వారా అందించబడిన కృపలు కూడా సృష్టికి ముందు దేవునిమనస్సు నందున్నవి. కృప అవసరమైన కారణమును మూడవ పాఠమునందు అధ్యయనము చేయుదము.

> *పితృ పారంపర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయవస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తము చేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత, విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా ఆయన జగత్తు పునాది వేయబడక మునుపే నియమింపబడెను గానీ తన్ను మృతులలో నుండి లేపి తనకు మహిమ నిచ్చిన దేవుని యెడల తన ద్వారా విశ్వాసులైన మీ నిమిత్తము, కడవరి కాలముల యందు ఆయన ప్రత్యక్షపరచబడెను. కాగా మీ విశ్వాసమును నిరీక్షణయు దేవునియందు ఉంచబడి యున్నది.*
>
> *1 పేతురు 1:18-21*

పేతురు తన రెండు పత్రికలు వ్రాయుటలో చెప్పిన ఉద్దేశముద్వారా ఈ లేఖనపు సందర్భము అర్థము చేసికొనబడుతుంది. అతడు "మీ అపోస్తలుల ద్వారా ఇచ్చిన ఆజ్ఞను మీరు జ్ఞాపకము

చేసికొనవలెనను విషయమును మీకు జ్ఞాపకము చేసి, నిర్మలమైన మీ మనస్సులను రేపుచున్నాను" (2 పేతురు 3:1-2) అన్నాడు. అందుకు ఈ పత్రిక వ్రాసితినన్నాడు. అబద్ధ బోధకులు మరియు నాస్తికులు పెట్టు శ్రమలను గూర్చి సంఘమును సిద్ధపరచుటకు పేతురు వ్రాసినాడు (2 పేతురు 2:1-4; 3:3, 4). సిలువపై యేసు తన భౌతిక జీవితమును బలిగా అర్పించినందున, కొత్త జన్మ నందలి కృపలు మరియు విశ్వాసము ద్వారా నీతి మంతులుగా తీర్చబడుట, క్రైస్తవుల ద్వారా అనుభవించబడతాయి. ఈ కృపలయందలి విశ్వాసము, ఈ గంటలో, పరిశుద్ధాత్మ యొక్క నాయకత్వము మరియు సహవాసము అనుభవించు అవకాశమును విశ్వాసులైన క్రైస్తవులకు ఇస్తుంది (అపో. కార్య. 5:32). యేసు బలియొక్క నాణ్యతను బట్టి, పరిశుద్ధాత్మ క్రైస్తవుల కొరకు పరిశుద్ధపరచు కార్యమును చేస్తాడు (యోహాను 7:37-39; 2 థెస్స. 2:13-15). పరిశుద్ధాత్మ యొక్క పరిశుద్ధపరచు అభ్యాసమునందు విశ్వాసముంచుటకు తగినంతగా దేవుని ప్రేమించుటకు నిర్ణయించుకొనిన, తిరిగి జన్మించిన విశ్వాసులైన క్రైస్తవులందరికీ ఈ కృప చెందుతుంది. మనము క్రీస్తు స్వరూప ములోనికి మార్చబడుటలో మనకు సహకరించుట పరిశుద్ధాత్మ యొక్క పాత్ర (రోమా 8:13, 14; 1 పేతురు 1:2). ఇది మరొక పాఠము యొక్క అంశమైయున్నది. అనేక సందర్భములలో క్రైస్తవులు "మన పితరుల నుండి మనకు అప్పగింపబడిన నిస్సారమైన జీవిత విధానము" నుండి విడిపింపబడినాము. ఈ "జీవితపు పెట్టె" నుండి ప్రజా సమూహములు ఎప్పుడూ తప్పించుకొనలేవు.

విశ్వాసులైన సంఘ సభ్యులు "క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును" ప్రస్తుతము అనుభవిస్తున్నారు. "ప్రపంచములను సృజింపక ముందు" ఇది కూడా దేవుని మనస్సులో ఉన్నది.

> *మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకను గ్రహించెను. ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లుగా, తన చిత్త ప్రకారమైన దయా సంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమ చేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.* ఎఫెసీ. *1:3-6*

ఈ లేఖనము ఎఫెసులోని పరిశుద్ధులకు వ్రాసిన పత్రిక యొక్క ఉపోద్ఘాతము నకు ప్రారంభము, తత్ఫలితముగా ఒక సమూహముగా సంఘము కొరకు మరియు వ్యక్తిగతముగా ప్రతి సభ్యుని కొరకు ప్రపంచములను సృజింపక మునుపు దేవుని మనస్సులో ఉన్నదానిని అర్థము చేసికొనుట కొరకైన సందర్భమిది. పౌలు ఎఫెసునకు వెళ్ళి దేవుని రాజ్యమును గూర్చి బోధించినాడు (అపో. కార్య. 19:8). ఎఫెసులోని సంఘము "తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులుగా" కొలొస్స 1:13 ఉండుటకు పిలుపును అంగీకరించిన ప్రజలతో నిర్మితమైనది. లోక రాజ్యములో ఉన్న ప్రజలకు తిరిగి జన్మించు అవకాశమును దేవుడు ముందుగానే నిర్ణయించినాడు. "ఆయన కుమారుని సారూప్యములోనికి" మారుటకు క్రీస్తునందు ఆత్మ సంబంధమైన ఆశీర్వాదముల యొక్క కృప అవసరమైయున్నది. మన మహిమ కొరకు ఆయన ముందుగా నిర్ణయించిన ప్రణాళికనందు విశ్వాసము కలిగిన ప్రజలు ఆయనకు ముందుగానే తెలుసు.

సృష్టిలో ఆయన పని ప్రారంభించక ముందు ప్రతి మానవుని కొరకైన దేవుని మనస్సును గూర్చి ఈ పాఠములోని లేఖనములను చదివి అర్థము చేసికొనుట కష్టము కాదు. ఈ లేఖనములు సత్యమని నమ్ముటకు మనము తీర్మానించుకొనవచ్చును లేక దేవుని చిత్తమును తిరస్కరించవచ్చును. తన రాజ్యమునకు పిల్లలను చేర్చవలెనన్న దేవుని కోరిక, మానవుల పక్షముగా ఎన్నుకొనుటను అడుగుతుంది. ఈ లేఖనములను నమ్మవలెనని మనము నిర్ణయించుకొనక పోయినట్లయితే, తరువాత మనము చదివే దేవుని వాక్యము మనలను వేరే దిశకు నడిపిస్తుంది. బైబిలు అధ్యయనములో మూడు కారణములను బట్టి అది తప్పు దిశలో ఉంటుంది.

**ఒకటి:** లేఖనములు తెలియజేసిన సందర్భములోనే, దేవుని పిల్లల గుర్తింపు మన కొరకు స్పష్టముగా ఏర్పాటు చేయబడినది.

**రెండు:** పిల్లలు కావలెనన్న దేవుని కోరికను తృప్తిపరచుటకు; రాజుగా పాలించు టకు మరియు ప్రధాన యాజకుడుగా సేవచేయుటకు సరియైన సమయములో యేసు పంపబడువరకు, యుగములన్నిటిలో మానవుల అపరాధములను దేవుడు ఓపికగా ఎలా సహించినాడో దానిని గూర్చినదే బైబిలులోని దేవుని కథ.

**మూడు:** ప్రపంచములను, మానవులను ఆయన సృష్టింపకముందు దేవుని మనస్సులో ఏమున్నదో, బైబిలులోని ఆయన కథ ముగింపులో అదే జరుగుతుంది. దయచేసి లూకా 6:35; హెబ్రీ. 2:10-13; ప్రకటన 3:21; 21:7 చదవండి.

ఈ లేఖనములలో విశ్వాసముంచిన మనము, మన నిజగుర్తింపునకు వచ్చి యున్నాము. మనము దేవుని పిల్లలముగా ఎరుగబడుటను బట్టి, మనమెవరమో మనకు తెలుసు (మత్తయి 5:9). మనము సర్వ హక్కులతో దేవుని పిల్లలమని మనకు తెలుసు (రోమా 8:16; గలతీ. 4:4-6). **మన విశ్వాస ద్వారము "పరలోక రాజ్యము"లోనికి తెరువబడి ఉన్నది.** (ఎఫెసీ. 2:7). దేవుని వాక్యమునందు మనము విశ్వాసము ఉంచుటకు నిర్ణయించుకొనుటను బట్టి అది మనకు సంభవిస్తుంది. ఈ విధానములో పరిశుద్ధాత్మ క్రైస్తవులను దేవుని కుమారులను గుర్తింపులోనికి నడిపిస్తాడు. "మనము దేవుని పిల్లలమని ఆత్మతానే మన ఆత్మతో కూడా సాక్ష్యమిచ్చుచున్నాడు. మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము, క్రీస్తుతో కూడా మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడిన యెడల, క్రీస్తుతోడి వారసులము" (రోమా 8:16, 17).